## క్లుప్తంగా

### కార్మెల్‌మాత మహోత్సవాలు ప్రారంభం



పెనమలూరు:కానూరు కార్మెల్‌మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు ప్రారంభమయ్యాయి. రెవరండ్ ఫాదర్ సలివేంద్ర శౌరి శనివారం వివరాలు తెలిపారు. కార్మెల్‌మాత పుణ్యక్షేత్ర మహోత్సవాలు శుక్రవారం రాత్రి ప్రారంభించామన్నారు. కార్మెల్‌మాత పతాకావిష్కరణ ఘనంగా చేశామని తెలిపారు. ఈ నెల 14వ తేదీ వరకు ప్రతి రోజు కార్మెల్‌మాతకు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహిస్తామన్నారు. 15వ తేదీన కార్మెల్‌మాత స్వరూపంతో సాయంత్రం 4 గంటలకు కామయ్యతోపు పురవీధుల్లో ఊరేగింపు, దివ్యబలిపూజ, ఉంటుందన్నారు. 16వ తేదీ సాయంత్రం 6 గంటలకు ఫాదర్ బొల్లికొండ జయరాజ్ ఆధ్వర్యంలో కార్మెల్‌మాత మహోత్సవ సమిష్టి దివ్యపూజా బలి కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

### పశు సంరక్షణకు మెరుగైన చర్యలు

కంకిపాడు: పశుసంరక్షణ, పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. కంకిపాడు పశుసంవర్థకశాఖ కార్యాలయం ప్రాంగణంలో రూ.25 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించిన డాక్టర్ వైఎస్సార్ నియోజకవర్గ స్థాయి పశు వ్యాధి నిర్ధారణ ప్రయోగశాలను ఎమ్మెల్యే పార్థసారథి శనివారం ప్రారంభించారు. తొలుత ప్రాంగణంలో ఏర్పాటుచేసిన పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించి పాడి రైతులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయం, పాడి పరిశ్రమ సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తుందన్నారు. వసతులను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీ బాబు, సర్పంచ్ బాకీ రమణ, జిల్లా పశువైద్యాధికారి ఎంఎస్ దివాకర్, డీడీ ఎం.జగన్నాథరావు, ఏడీ జి. శ్రీనివాసరావు, రామశేఖర్, పశువైద్యాధికారి డాక్టర్ జి.రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.

### ఘనంగా హనుమాన్ జన్మనక్షత్ర పూజలు

హనుమాన్‌జంక్షన్‌రూరల్: స్థానిక ప్రసిద్ధ అభయాంజనేయ స్వామి దేవస్థానంలో హనుమాన్ జన్మనక్షత్రంను పురస్కరించుకుని శనివారం స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఆలయాన్ని, స్వామి వారిని పూలమాలలతో ప్రత్యేకంగా అలంకరించారు. తెల్లవారుజాము నుంచే అధిక సంఖ్యలో భక్తులు అభయాంజనేయస్వామిని దర్శించుకుని పూజలు నిర్వహించారు. దేవస్థానం ప్రాంగణంలోని ఆధ్యాత్మిక వేదికపై స్వామి వారి పంచలోహ విగ్రహానికి అష్టోత్తర శతకలశాలతో విశేష పూజలు, పసుపు, కుంకుమలతో అభిషేకాన్ని ఆలయ అర్చకులు వైభవంగా నిర్వహించారు. అనంతరం దాత పుట్టి లక్ష్మణరావు, లక్ష్మి దంపతుల ఆర్థికసాయంతో యరమదల రామస్వామి ధర్మసత్రంలో అన్నదానం నిర్వహించారు. దెందులూరు ఏఎంసీ చైర్మన్ అప్పన కనకదుర్గాప్రసాద్, ఆలయ పాలకమండలి చైర్మన్ నెరుసు భూషణం, ఈవో కూచిపూడి శ్రీనివాస్ పాల్గొన్నారు.

### బాలిక అదృశ్యంపై కేసు

పెనమలూరు:యనమలకుదురులో బాలిక అదృశ్యం కావటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. చిన్నవంతెన వద్ద చాత్రగడ్డ దుర్గాకల్యాణి కుటుంబ సభ్యులతో ఉంటుంది. ఆమె సోదరి గత కొద్ది కాలం క్రితం మృతి చెందటంతో సోదరి మైనర్ కుమార్తె (16) దుర్గాకల్యాణి వద్దే ఉంటుంది. బాలిక పటమటలో సమోసాల కంపెనీలో పని చేస్తుంది. కాగా ఈ నెల 6వ తేదీన పనికని వెళ్లిన బాలిక తిరిగి ఇంటికి రాలేదు. ఘటన పై పోలీసులు కేసు నమోదు చేశారు.

### కూరగాయలు పంపిణీ

రామవరప్పాడు: వెంకమ్మ పేరంటాలమ్మ ఆలయంలో శనివారం భక్తులకు రకరకాల కూరగాయలతో కూడిన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఆషాఢమాసం పురస్కరించుకుని ఈనెల 7న అమ్మవార్లకు భక్తులు అందజేసిన రకరకాల కూరగాయలతో శాకంబరిదేవిగా అలంకరించారు. అమ్మవార్లకు అలంకరించిన కూరగాయలను ప్యాకెట్లుగా వేరు చేసి ప్రసాద రూపంలో భక్తులకు అందజేశారు. కార్యక్రమంలో ఆలయ చైర్మన్ బోయిన భాను ప్రదీప్, ఈవో లోకేశ్వరి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

సాక్షి
సాక్షి దినపత్రికలో ప్రకటనల కోసం మీ ప్రాంతంలో మా ప్రతినిధులు అందుబాటులో ఉన్నారు.
వివాహ, జన్మదిన, పదవీ విరమణ శుభాకాంక్షలు
వ్యాపార, ఉద్యోగ, బహిరంగ ప్రకటనలు
శ్రద్ధాంజలి, నిర్యాణము, వర్ధంతి మొదలగు
అన్ని రకాల ప్రకటనలు ఇవ్వదలిచిన వారు సంప్రదించండి.
పెనమలూరు డివిజన్
90105 77706 (ఉయ్యూరు)
99122 20539 (పెనమలూరు)
90102 10382 (గన్నవరం)
Office mail : sakshiads@gmail.com

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా వైఎస్సార్



కానూరులో ప్రసంగిస్తున్న ఎంపీ వల్లభనేని బాలశౌరి, చిత్రంలో ఎమ్మెల్యే పార్థసారథి తదితరులు



గన్నవరం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద మహానేతకు నివాళులర్పిస్తున్న వైఎస్సార్ సీపీ నేతలు



హనుమాన్‌జంక్షన్‌లో వైఎస్సార్ విగ్రహం వద్ద కేక్ కట్ చేస్తున్న రవిశంకర్, జెడ్పీటీసీ గంగాభవాని



తాడిగడప రైతుభరోసా కేంద్రంలో కేక్‌కట్ చేస్తున్న రైతు రామాంజనేయులు, ఏవో శైలజ



కేక్ కట్ చేస్తున్న రాష్ట్ర గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ తదితరులు



ప్రసాదంపాడులో బాటసారులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేస్తున్న దృశ్యం

## వాడవాడలా మహానేత వైఎస్సార్ జయంతి

పెనమలూరు:మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి కుల, మత, రాజకీయాలకు అతీతంగా అందించిన సంక్షేమ పాలనతో తెలుగు ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని మచిలీపట్నం పార్లమెంట్ సభ్యుడు వల్లభనేని బాలశౌరి అన్నారు. కానూరు వందడుగుల రోడ్డులోని పెనమలూరు నియోజకవర్గ వైఎస్సార్ సీపీ కార్యాలయంలో శనివారం మహానేత జయంతి ఘనంగా నిర్వహించారు. తొలుత వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఎంపీ బాలశౌరి మాట్లాడుతూ వైఎస్సార్ అందించిన పరిపాలన, ప్రజాసేవ ప్రపంచ స్థాయిలో గుర్తింపు వచ్చిందన్నారు. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్‌మెంట్‌తో పాటు రైతులకు అండగా నిలిచి వ్యవసాయాన్ని లాభసాటిగా చేశారన్నారు. మైనార్టీలకు 4 శాతం రిజర్వేషన్లు కల్పించారని తెలిపారు. మహానేత వైఎస్.రాజశేఖర్‌రెడ్డి సంక్షేమ పథకాల రూపశిల్పిని, ఆయన పాలనలో అనేక మంది పేద విద్యార్థులు, కుటుంబాలు బాగుపడ్డాయని ఎమ్మెల్యే కొలుసు పార్థసారథి అన్నారు. వైఎస్సార్ మరణం దురదృష్టకరమని తెలిపారు. వ్యవసాయం దండగా అని చంద్రబాబు అన్న సమయంలో వ్యవసాయం లాభసాటని వైఎస్సార్ నిరూపించి రైతులకు అండగా నిలిచారని తెలిపారు. ఆర్టీసీ జోన్ చైర్‌పర్సన్ తాతినేని పద్మావతి, వివిధ కార్పొరేషన్ డైరెక్టర్లు పి.రాఘవరావు, రామినేని రమాదేవి, నక్కా శ్రీనివాసరావు, జెడ్పీటీసీ బాకీబాబు, ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, ఉయ్యూరు చైర్మన్ వల్లభనేని నాని, మార్కెట్ కమిటీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, సర్పంచి శ్రీసివా సాచౌదరి, నేతలు అన్నే వేణుగోపాలకృష్ణమూర్తి, వెలగపూడి వరప్రసాద్, వల్లే నరసింహారావు, జంపాన కొండలరావు, చాంద్‌బాషా, సిద్దిఖ్, వేమూరి రాజా, బాలకృష్ణ, రహీం, నర్రాచంటి, మేడసాని రమేష్‌బాబు, పోలవరపు బాబి, అర్జున్‌రెడ్డి, జీవన్, బందెల రాజు, వీరబాబు, విజయ్‌కుమార్, ఖాదర్, తాళ్ల నరేంద్ర తదితరులు పాల్గొన్నారు.

**రైతు భరోసా కేంద్రాల్లో....**

పెనమలూరు:తాడిగడప రైతుభరోసా కేంద్రంలో మహానేత వైఎస్సార్ జయంతి సందర్భంగా శనివారం రైతులు రైతు దినోత్సవం ఘనంగా చేశారు. ఆర్బీకేలో తొలుత రైతులు కేక్‌కట్ చేశారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయాధికారి కనకమేడల శైలజ మాట్లాడుతూ వైఎస్.రాజశేఖరరెడ్డి పాలనలో రైతులకు చాలా మేలు జరిగిందన్నారు. ఆయన రైతులను అనేక విధాలుగా ఆదుకున్నారని తెలిపారు. రైతులు మేడసాని రామాంజనేయులు, ఎం.రమేష్, నెక్కలపూడి రాఘవయ్య, మేడసాని సత్యనారాయణ, వైఎస్సార్ సీపీ నేతలు కటికల క్రిష్టోఫర్, శ్రీకాంత్‌రెడ్డి, జిన్నా, ఖాదర్‌బాషా, వీఏఏ వర్ధిని పలువురు పాల్గొన్నారు. గంగూరులో పది మంది రైతులను సన్మానించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీటీసీ సభ్యుడు, గ్రామ వైఎస్సార్ సీపీ సీనియర్ నేత అక్బర్‌పాషా మాట్లాడారు. నేతలు బంగారు నాగేంద్రబాబు, ఘని, జాని, గ్యాబ్రేల్, రాజేష్, రవి, చిట్టూరి సుబ్బారావు పలువురు పాల్గొన్నారు.

**రోగులకు పండ్లు పంపిణీ...**

కంకిపాడు: మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి వాడవాడలా ఘనంగా నిర్వహించారు. కంకిపాడు పట్టణంలోని వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత చిత్రపటానికి ఎమ్మెల్యే పార్థసారథి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కంకిపాడు సామాజిక ఆరోగ్య కేంద్రంలో రోగులకు దుప్పట్లు, పండ్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నెరుసు రాజ్యలక్ష్మి, జెడ్పీటీసీ బాకీ బాబు, ఏఎంసీ చైర్మన్ మద్దాలి రామచంద్రరావు, జేసీఎస్ మండల ఇన్‌చార్జి రాచూరి చిరంజీవి, సీహెచ్‌సీ చైర్మన్ మేదండ్రావు కుటుంబరావు, అగ్రిబోర్డు చైర్మన్ చాట్ల విజయ్‌బాబు, మాజీ చైర్మన్ నత్తా వెంకటేశ్వరరావు, మాజీ ఎంపీపీ మాదు శ్రీహరిరాణి, వివిధ కార్పోరేషన్‌ల డైరెక్టర్లు నక్కా శ్రీనివాసరావు, రామినేని రమాదేవి, నందిపాటి బిందుమాధవి, పార్టీ జిల్లా నాయకులు బండి నాంచారయ్య, మాదు వసంతరావు, సిహెచ్ సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. మండలంలోని నెప్పల్లి గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు కొణతం గిరిధర్, మండవ కిషోర్, రాయసం వెంకటరమణ, బత్తుల కామేశ్వరరావు, నర్రా రమేష్ బాబు, అసిలేటి బాలస్వామి, పోలిమెట్ల సురేష్, ఈడుపుగంటి రుద్రయ్య, డొక్కు బ్రహ్మయ్య, పానుగుమాటి చంటి, కొణతం చిన్నయ్య పాల్గొన్నారు.

**చిరస్మరణీయుడు వైఎస్సార్**

ఉయ్యూరు: మహానేత వైఎస్సార్ జయంతి మండలంలోని అన్ని గ్రామాల్లో శనివారం ఘనంగా నిర్వహించారు. అన్ని రైతుభరోసా కేంద్రాల పరిధిలో రైతుదినోత్సవం చేశారు. మండలంలోని పెద ఓగిరాల గ్రామంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎమ్మెల్యే పార్థసారథి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా అభిమానులు ఏర్పాటు చేసిన అన్నదానాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ బాకీ బాబు, సర్పంచ్ త్రిపురం లక్ష్మి, ఎంపీటీసీ గుంటక నాగిరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ బొమ్ము లక్ష్మారెడ్డి, నాయకులు త్రిపురం చందు, సుబ్బారావు, అభిమానులు పాల్గొన్నారు. ఉయ్యూరు పట్టణంలో బస్టాండు సెంటరులో వైఎస్సార్ విగ్రహానికి నాయకులు నివాళులర్పించి కేక్ కట్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, వైస్ చైర్మన్ సోలే సురేష్‌బాబు, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, కౌన్సిలర్ తెనాలి పద్మావతి, కోఆప్షన్ సభ్యుడు ఖలీల్, నాయకులు వణుకూరు సురేష్, అబ్దుల్‌సద్దాం, దాసు శ్రీనివాసరావు, దిరిశం జ్యోతిర్మయి పాల్గొన్నారు. ముదునూరు సెంటరులో మహానేత విగ్రహం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో సర్పంచ్ మొవ్వా వెంకట నాగలక్ష్మి, పార్టీ మండల అధ్యక్షుడు దాసే రవి, నాయకులు మొవ్వా జ్ఞానశేఖర్, పల్లపోతు శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. బోళ్లపాడు గ్రామంలో సర్పంచ్ తుమ్మూరు సురేష్‌రెడ్డి, తుమ్మూరు గంగారత్నం పాల్గొన్నారు. కలవపాములలో ఎంపీపీ చీలి కల్పన, సర్పంచ్ పానుగుమాటి బాలస్వామి వైఎస్సార్ జయంతి నిర్వహించారు. గండిగుంట, చిన ఓగిరాల, కడవకొల్లు గ్రామాల్లో వైఎస్సార్ జయంతి నిర్వహించారు.

**బడుగు, బలహీన వర్గాలకు సేవలు...**

గన్నవరం: శాసనసభ్యుడు వల్లభనేని వంశీమోహన్ కార్యాలయంలో మహానేత వైఎస్సార్ విగ్రహానికి ఎంపీపీ అనగాని రవి, వ్యవసాయ సలహా మండలి చైర్మన్ కాసరనేని గోపాలరావు వైఎస్సార్‌సీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి తోట వెంకయ్య, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండీ గౌసాని పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తొలుత వైఎస్సార్ జన్మదిన కేక్‌ను కట్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పేద, బడుగు, బలహీన వర్గాలకు వైఎస్సార్ చేసిన సేవలను స్మరించుకున్నారు. మండల పార్టీ అధ్యక్ష, కన్వీనర్లు పడమట సురేష్, నీలం ప్రవీణ్‌కుమార్, జేసీఎస్ మండల ఇన్‌చార్జ్ కైలే శివకుమార్, మండల కోఆప్షన్ సభ్యులు షేక్ కరిముల్లా, వైఎస్సార్ సీపీ నేతలు సామల ఆంజనేయులు, ఎస్‌కేఎంఎంఏ కలాం, పామర్తి మాధవ్ తదితరులు పాల్గొన్నారు. కేసరపల్లిలోని వైఎస్సార్ విగ్రహానికి సర్పంచి చేబ్రోలు లక్ష్మీమౌనిక, వైస్ ఎంపీపీ కాలగడ్డ శివనాగరాజకుమారి, వైఎస్సార్ సీపీ గ్రామ అధ్యక్షుడు బొడ్డు ఆంజనేయవరప్రసాద్ తదితరులు నివాళులర్పించారు. అజ్జంపూడిలో సర్పంచి కంచర్ల చిన్నా ఆధ్వర్యంలో మహానేతకు పుష్పాంజలి ఘటించారు.

**గన్నవరం రూరల్ మండలంలో....**

గన్నవరంరూరల్: గన్నవరం మండలంలో గ్రామ గ్రామాన వైఎస్సార్‌సీపీ చిత్రపటాలకు నాయకులు, అభిమానులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించారు. సావరగూడెం గ్రామ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ జెండా స్థూపం వద్ద పార్టీ నాయకుడు కారుమంచి మహేష్, గొల్లనపల్లి ఆర్బీకే వద్ద గ్రామ కన్వీనర్ గణపవరపు వెంకయ్య, ముస్తాబాద ఆర్బీకేలో సొసైటీ అధ్యక్షుడు మేడసాని శ్రీనివాస్ చౌదరి, ఎంపీటీసీ జి.భాగ్యరాజ్ డాక్టర్ రాజశేఖర్‌రెడ్డి చిత్రపటాలకు పూలమాలలు వేశారు. సూరంపల్లి సెంటర్‌లో జరిగిన డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమంలో సర్పంచ్ పులపాక బాబూరావు, సొసైటీ అధ్యక్షుడు తుల్లిమిల్లి ఏడుకొండలు, ఎంపీటీసీ సభ్యుడు కొండా సీతారామయ్య, మండల వ్యవసాయ సలహా మండలి డైరెక్టర్ పామర్తి మాధవ పాల్గొని కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. రామచంద్రాపురంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ సర్నాల రాంబాబు, నాయకులు కాజా సుబ్బారావు, కూరాకుల కోటేశ్వరరావు, బండి వెంకటేశ్వరరావు, లక్ష్మణ డాక్టర్ వైఎస్సార్‌కు నివాళులర్పించి కేక్ కట్ చేసి గ్రామస్తులకు పంచారు. కొత్తగూడెంలో సర్పంచ్ తూంపాటి రాంబాబు, జొన్నలగడ్డ శివశంకర్, అంగడాల సాంబయ్య, కృష్ణారావు ఆధ్వర్యంలో డాక్టర్ వైఎస్సార్ జయంతి నిర్వహించి కేక్ కట్ చేశారు.

**విజయవాడ రూరల్ మండలంలో.....**

రామవరప్పాడు: విజయవాడ రూరల్ మండలం రామవరప్పాడు, ప్రసాదంపాడు, ఎనికేపాడు, నిడమానూరు, గూడవల్లి గ్రామాల్లో వైఎస్సార్ జయంతి కార్యక్రమాలు నిర్వహించారు. ఎనికేపాడులో గౌడ కార్పొరేషన్ చైర్మన్ మాదు శివరామకృష్ణ వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. గ్రామ సర్పంచ్ రాచమళ్ల పూర్ణచంద్రరావు, వైఎస్సార్ సీపీ నాయకుడు కోనేరు సుబ్బారావు, గ్రామ కన్వీనర్ మాదు సుబ్బారావు, ఉపసర్పంచ్ టంకసాల శివప్రసాద్, ఎంపీటీసీ సభ్యులు రాచమళ్ల రత్నకుమారి, గంగుల శ్రీనివాసరావు, రాచమళ్ల శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు. ప్రసాదంపాడు సొసైటీ ఆవరణలో గొల్లపూడి మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ కొమ్మా కోటేశ్వరరావు వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం కేక్ కట్ చేసి బాటసారులకు బిర్యానీ ప్యాకెట్లు అందజేశారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ సాదం వెంకటేశ్వరరావు, గన్నవరం మార్కెట్‌యార్డ్ చైర్మన్ అంజనీకుమారి, జెడ్పీటీసీ సువర్ణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి ఆర్.వెంకటేశ్వరరావు, ఎంపీటీసీ, వార్డు సభ్యులు పాల్గొన్నారు. నిడమానూరులో సర్పంచ్ శీలం రంగారావు ఆధ్వర్యంలో నెహ్రూనగర్‌లోని వైఎస్సార్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రామవరప్పాడులో గ్రామ కన్వీనర్ సమ్మెట సాంబశివరావు ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.

**ఆర్బీకేల్లో రైతు దినోత్సవం...**

విజయవాడరూరల్: నున్న గ్రామంలో జరిగిన కార్యక్రమాల్లో మండల వ్యవసాయ సలహా మండలి చైర్మన్ యర్కారెడ్డి నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ పి.చంద్రారెడ్డి, ఎంపీటీసీ సభ్యులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని వైఎస్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. రైతుభరోసా కేంద్రం వద్ద రైతు దినోత్సవం నిర్వహించారు. పాతపాడు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ దేవగిరి ఓంకార్‌రెడ్డి వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పి.నైనవరంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ దావు వెంకటేశ్వరరావు, సర్పంచ్ బట్ట చిన్నబ్బాయి వైఎస్సార్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబాపురంలో వైఎస్సార్ సీపీ గ్రామ కన్వీనర్ నల్లమోతు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో మాజీ ఎంపీపీ తోడేటి రూబేన్, నాయకులు బెంజిమెన్, జోగా ప్రవీణ్ పాల్గొన్నారు.

**స్వీట్లు పంపిణీ....**

హనుమాన్‌జంక్షన్‌రూరల్: ఆర్టీసీ బస్టాండ్ సెంటర్‌లో వైఎస్సార్ సీపీ మండల కమిటీ ఆధ్వర్యంలో వైఎస్సార్ చిత్రపటానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఏపీ నాటక అకాడమీ డైరెక్టర్ నక్కా గాంధీ, వైఎస్సార్ సీపీ రైతు విభాగం జిల్లా అధ్యక్షుడు ఆవిర్నేని శేషగిరిరావు, పీఏసీఎస్ చైర్మన్ దయాల విజయ నాయుడు, ఎంపీపీ యర్రగొర్ల నాగేష్, ఎంపీటీసీ సభ్యుడు పడకల కోటేశ్వరరావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు షేక్ తానీషా, వైఎస్సార్ సీపీ నాయకులు నన్నపనేని చలపతి, ఎత్తుల రాము, పొలిమెట్ల యాకోబు, కోటా ప్రకాష్ పాల్గొన్నారు. విజయవాడరోడ్డులోని వైఎస్ రాజశేఖరరెడ్డి విగ్రహం వద్ద వైఎస్సార్ సీపీ యువనేత దుట్టా రవిశంకర్ పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు. అనంతరం పార్టీ కార్యకర్తలు ఏర్పాటు చేసిన వైఎస్సార్ బర్త్‌డే కేక్‌ను కట్ చేశారు. జెడ్పీటీసీ సభ్యురాలు కొమరవల్లి గంగాభవాని, బొమ్ములూరు, శేరినరసన్నపాలెం సర్పంచ్‌లు కాటూరు విజయభాస్కర్, అడపా అంజిబాబు, ఉప సర్పంచ్ దుట్టా శివన్నారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు యనమదల సాంబశివరావు, వేగిరెడ్డి బాలాజీ, బొడ్డు జగన్, మట్టా వెంకటేశ్వరరావు, నూకల బాలాజీ, కడవకొల్లు రాజేష్ పాల్గొన్నారు.



గంగూరులో రైతులను సన్మానిస్తున్న అక్బర్‌పాషా



నున్నలో వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న పార్టీ నాయకులు



పెద ఓగిరాలలో అన్నదానం ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి



పెద ఓగిరాలలో వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే



ముదునూరులో మహానేత వైఎస్సార్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న నేతలు



కంకిపాడులో రోగులకు దుప్పట్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి



తేలప్రోలులో వైఎస్సార్ జయంతి నిర్వహిస్తున్న నాయకులు



వైఎస్సార్ సీపీ కార్యాలయంలో మహానేత వైఎస్సార్ జయంతిలో ఎమ్మెల్యే పార్థసారథి

# సంక్షేమ పాలనతో ప్రజల్లో సంతోషం

ఉయ్యూరు: సంక్షేమ పాలనతో ప్రజలు సంతోషంగా జీవిస్తున్నారని ఎమ్మెల్యే పార్థసారథి అన్నారు. పట్టణంలోని సుందరంపేటలో 13, 14 వార్డుల పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఎమ్మెల్యే పార్థసారథి ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ పాలన వివరించి, ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని తెలియజేశారు. ప్రజా సమస్యలు అడిగి తెలుసుకుని ప్రభుత్వ పాలనపై ప్రజాభిప్రాయాన్ని సేకరించారు. ఎమ్మెల్యే పార్థసారథి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పాలనపై ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారని చెప్పారు అర్హతే కొలమానంగా పథకాలు అందరికీ అందుతున్నాయని పేర్కొన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వల్లభనేని సత్యనారాయణ, ఆయా వార్డు కౌన్సిలర్‌లు పైలా శ్రీనివాసరావు, కూరాడ వెంకటలక్ష్మి, ప్రభుత్వాసుపత్రి చైర్మన్ జంపాన కొండలరావు, నాయకులు అమరాపు సాంబ, కొండపల్లి రమేష్, కొండపల్లి హరి, తరిమిజ్జి రమణ, కరణం శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



సుందరమ్మపేటలో సంక్షేమ పాలన వివరిస్తున్న ఎమ్మెల్యే పార్థసారథి

# గాయపడిన వ్యక్తి మృతి

పెనమలూరు రోడ్డు ప్రమాదంలో గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తి మృతి చెందటంతో పోలీసులు శనివారం కేసు నమోదు చేశారు. పెనమలూరు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం యనమలకుదురు నేతాజీ రోడ్డుకు చెందిన ఎం.కృష్ణ (45) కూలీ పనులు చేస్తుంటాడు. ఆయన ఈ నెల 4వ తేదీన ఉదయం టీ తాగటానికి ఇంటి నుంచి డొంకరోడ్డులోకి రాగా గుర్తు తెలియని వాహనం ఢీ కొట్టింది. ఈ ఘటనలో తీవ్రంగా గాయపడటంతో విజయవాడ ప్రభుత్వాస్పత్రిలో చికిత్సకై చేర్చారు. చికిత్స పొందుతున్న కృష్ణ శుక్రవారం రాత్రి ఆస్పత్రిలో మృతి చెందాడు. ఈ ఘటన పై మృతుడి కుమారుడు రత్నప్రసాద్ ఇచ్చిన ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేశారు.

# కంటి వెలుగు శిబిరం పరిశీలన

ఉయ్యూరు: మండలంలోని కలవపాములలో వైఎస్సార్ కంటి వెలుగు శిబిరాన్ని డీఎంహెచ్‌ఓ డాక్టర్ గీతాబాయి శనివారం సందర్శించారు. కంటి పరీక్షలను పరిశీలించి వైద్య సేవలపై ఆరా తీశారు. అనంతరం సబ్ సెంటరును తనిఖీ చేసి సీజనల్ వ్యాధులు పట్ల ప్రజలకు అవగాహన పెంచాలని సూచించారు. కార్యక్రమంలో కాటూరు పీహెచ్‌సీ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా
అస్సెట్ రికవరీ బ్రాంచి (79170), విజయవాడ.
4వ అంతస్తు, ఆంధ్రాబ్యాంక్ బిల్డింగ్, ఆర్ ఆర్ అప్పారావు వీధి, విజయవాడ, ఏపీ - 520001. E-mail: arb.vijayawada@unionbankofindia.bank

ఇ-వేలం అమ్మకం ప్రకటన

సెక్యూరిటైజేషన్ మరియు రీ కన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ చట్టం, 2002 ప్రకారం పూర్వపు ఆంధ్రాబ్యాంక్ / కార్పొరేషన్ బ్యాంక్ ఇప్పుడు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, ఇప్పుడు ఈ ఖాతాలు అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ కు బదిలీ... [illegible] ... యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచ్, విజయవాడ వారిచే ఇ-వేలం అమ్మకం ద్వారా ది. 27-07-2023న ఆస్తులను విక్రయించేందుకు నిర్ణయించడమైనది. బిడ్లు సమర్పించుటకు ఆఖరుతేదీ, రిజర్వు ధర, ధరావత్తు మొత్తము ఈ క్రింది విధముగా ఉన్నవి.

1) ఋణగ్రహీతలు / కో ఆబ్లిగెంట్స్ / తనఖాదారులు / హామీదారులు : [illegible]

బకాయి మొత్తం : ది. 31-03-2021 నాటికి రూ. 1,55,60,783.80/- [illegible]

ఆస్తి వివరములు : ఆస్తి నెం. 2 : [illegible] మొత్తం 209 చ॥గజాలు.

రిజర్వు ధర : రూ. 13,58,000/- ధరావత్తు : రూ. 1,35,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 3 : [illegible] మొత్తం 608.29 చ॥గజాలు.

రిజర్వు ధర : రూ. 97,32,000/- ధరావత్తు : రూ. 9,73,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 4 : [illegible] మొత్తం 160.3 చ॥గజాలు.

రిజర్వు ధర : రూ. 65,78,000/- ధరావత్తు : రూ. 6,57,800/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

ఆస్తి నెం. 5 : [illegible] మొత్తం 121 చ॥గజాలు.

రిజర్వు ధర : రూ. 37,92,000/- ధరావత్తు : రూ. 3,79,200/- బిడ్ పెంపుదల మొత్తం : రూ. 10,000/-

వేలం అమ్మకం యొక్క వివరణాత్మక నిబంధనలు మరియు షరతుల కోసం https://www.ibapi.in మరియు యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వెబ్ సైట్ : www.unionbankofindia.co.in నందు చూడగలరు. [illegible] Mail ID: arb.vijayawada@unionbankofindia.bank లో సంప్రదించవచ్చు.

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్ 2002 లోని రూలు 8(6)/ రూలు 9(1) అనుసరించి చట్టబద్ధమైన 15 రోజుల అమ్మకం నోటీసు
[illegible]

తేది : 06-07-2023
ప్రదేశం : విజయవాడ
అధీకృత అధికారి,
యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, అస్సెట్ రికవరీ బ్రాంచి, విజయవాడ